# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 259 సోమవారం | 22 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల రూ. 5




2లో

## భూమిని కాపాడుకుందాం..

ఆ బాధ్యత మనందరిది

హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్



8లో..

## పది మంది.. 11 సెట్ల నామినేషన్లు

తొలి నామినేషన్ వేసిన కడియం కావ్య

మాజీ మంత్రి ఎర్రబెల్లితో వచ్చి సుధీర్ కుమార్ నామినేషన్



8లో

## మీ ఆశీర్వాదంతో.. అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తా

రైల్వే డివిజన్, కోచ్ ఫ్యాక్టరీ సాధిస్తా..


వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య



8 లో..

## పెద్ద రథంపై ఊరేగిన.. సీతారాములు

ముగిసిన తిరుకళణ బ్రహ్మోత్సవం



# మేయర్ ఒంటరి..?


బీఆర్ఎస్‌కు దూరం - అందని హస్తం

కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నాలు

గ్రీన్ సిగ్నల్ ఇవ్వని హైకమాండ్

ఆమె చేరికను వ్యతిరేకిస్తున్న స్థానిక లీడర్లు

మాజీ కార్పొరేటర్, కోడలు అశ్రితా రెడ్డి బంధువులతో పైరవీలు



వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రథమ పౌరురాలిగా ఒక వెలుగు వెలిగిన గుండు సుధారాణి ఒంటరిగా మిగిలారా..? నా మాటే శాసనం అంటూ గత మూడు సంవత్సరాలపాటు బల్దియాను గడగడలాడించిన ఆమె నేడు అందరికీ దూరంగా ఉంటున్నారా..? ఆమె మేయర్‌గా అధికార పీఠం ఎక్కిన తర్వాత అభివృద్ధి కుంటుపడిందా..? అవినీతి పెరిగిపోయిందా..? ఆమె అసమర్థత కారణంగానే గ్రేటర్ పరిధిలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఓటమి పాలైందా అంటే అవుననే సమాధానమే వస్తుంది. ఇటీవలి కాలంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న సుధారాణి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రచారం సాగింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి అశీర్వాదం పొందారు. అయితే ఆమె చేరికను రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, పలువురు కార్పొరేటర్లతోపాటు స్థానిక కాంగ్రెస్ లీడర్లు తీవ్రంగా వ్యతిరేకించడంతో హైకమాండ్ నుంచి బ్రేక్ పడింది. అయినప్పటికీ పట్టువదలని విక్రమార్కుడిలా మాజీ కార్పొరేటర్, కోడలు అశ్రితా రెడ్డి బంధువుల ద్వారా కాంగ్రెస్ పెద్దలతో మంతనాలు జరుపుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా కనీసం ఉన్న పార్టీలోనైనా కొనసాగుదామనుకున్న ఆమెకు చుక్కెదురైంది. సుధారాణి పేరును ప్రోటోకాల్ జాబితానుంచి తొలగించాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నెల రోజుల క్రితమే ఆదేశాలు జారీ చేయడంతో ఆమె పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిగా మారిందన్న ప్రచారం సాగుతోంది. - వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..

# మేయర్ ఒంటరి..?




**బీఆర్ఎస్‌కు దూరం**

**అందని హస్తం**

**కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నాలు**

**గ్రీన్ సిగ్నల్ ఇవ్వని హైకమాండ్**

**ఆమె చేరికను వ్యతిరేకిస్తున్న స్థానిక లీడర్లు**

**మాజీ కార్పొరేటర్, కోడలు అశ్రితా రెడ్డి బంధువులతో పైరవీలు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలుగు దేశం పార్టీ ద్వారా రాజకీయ ఆరంగ్రేటం చేసిన గుండు సుధారాణి ఓరుగల్లులోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నైజం కలిగిన ఆమె అనతి కాలంలోనే అనేక ఉన్నత పదవులను అలంకరించారు. రాజ్య సభ సభ్యురాలిగా ఆమె పేరు ఢిల్లీ వరకు పాపులర్ అయింది. రాష్ట్రంలో బీఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే టీడీపీకి గుడ్ బై చెప్పి 2015లో అధికార పార్టీలో చేరారు. అటు టీడీపీ, ఇటు బీఆర్ ఎస్ లోను ఆమెకు ప్రత్యేక గుర్తింపు లభించడంతో వివిధ పదవులను అలంకరించారు. కేసీఆర్ ఆశీస్సులతో 2021 జూన్ లో గ్రేటర్ వరంగల్ మేయర్ గా బాధ్యతలు చేపట్టారు. బీఆర్ ఎస్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారానికి దూరం కావడం, రాష్ట్రంలో చోటు చేసుకున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో సుధారాణి కాంగ్రెస్ లోకి వెళ్లేందుకు సిద్ధమైంది. ఇందు కోసం కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నేతలు వేం నరేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, సీతక్కలతో టచ్ లో ఉంటూ ముహూర్తం ఖరారు చేసుకున్నారు. పరిస్థితులు అనుకూలించకపోవడంతో నేడు మేయర్ ఏకాకిలా మిగిలారు. పద్మశాలి కులంలో తనకు ఎదురు లేదని ఎగసిపడిన మేయర్ ప్రస్తుతం ఆటుపోట్లను చవిచూస్తున్నారు.



## హస్తం కోసం ఆరాటం..

రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ ప్రతిపక్షానికి పరిమితం కావడంతో సుధారాణి చూపు కాంగ్రెస్ పై పడింది. ఇందు కోసం కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నేతలు, గతంలో టీడీపీలో కలిసి పనిచేసిన వేం నరేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, సీతక్కలతో మంతనాలు జరిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన 13 మంది కార్పొరేటర్లతో కలిసి పార్టీ మారేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నారు. రేపో, మాపో పార్టీలో చేరడమే తరువాయి అన్నట్లుగా ప్రచారం సాగింది.

## వ్యతిరేకించిన కొండా వర్గం..

గుండు సుధారాణి కాంగ్రెస్ పార్టీలో చేరికను రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, పలువురు కార్పొరేటర్లతోపాటు స్థానిక కాంగ్రెస్ లీడర్లు తీవ్రంగా వ్యతిరేకింపచారు. ఆమె కాంగ్రెస్ పార్టీలోకి వస్తే పార్టీలో కార్యకర్తల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందంటూ హెచ్చరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో చేరాలన్న ఆమె ఆకాంక్షకు చివరి నిమిషంలో బ్రేక్ పడింది. ఆమెతో కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకున్న కొంతమంది కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, స్థానిక నేతలు మాత్రం బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## అశ్రితా రెడ్డి బందువులతో పైరవీలు..

కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు గుండు సుధారాణికి ద్వారాలు మూసుకుపోవడంతో ఆమె ఆందోళనకు గురవుతున్నారు. బీఆర్ ఎస్ పార్టీలో కొనసాగుదామన్న ఆ పార్టీ అధిష్ఠానం దగ్గరకు రానీయడం లేదు. దీంతో ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవాలన్న పట్టుదలతో సుధారాణి పావులు కదుపుతోంది. తాను చేయాల్సిన అన్ని ప్రయత్నాలు చేసినా ఆశించిన ప్రతిఫలం లభించకపోవడంతో చివరి అస్త్రంగా మాజీ కార్పొరేటర్, కోడలు అశ్రిత రెడ్డి బందువులతో పైరవీలు ప్రారంభించినట్లు ప్రచారం సాగుతోంది. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కోడలు అశ్రిత రెడ్డి బందువులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు చెప్పకొస్తున్నారు.

## ప్రోటోకాల్ నుంచి తొలగింపు..

గత కొంత కాలంగా బీఆర్ ఎస్ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న మేయర్ గుండు సుధారాణిపై అధిష్ఠానం కొరడా ఝులిపించింది. కొంత కాలం వేచి చూసే ధోరణిలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు పార్టీ పెద్దలు ఉన్నప్పటికీ ఆమె వ్యవహార శైలిలో మార్పు రాకపోవడంతో ప్రోటోకాల్ జాబితా నుంచి తొలగించారు. బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయాల్లోని స్థానిక నేతల ఫొటోలనుంచి కూడా ఆమె ఫొటోను తీసివేశారు. కేటీఆర్ ఆదేశాలతో అధికారిక పార్టీ కార్యకలాపాల్లో ఆమె పాల్గొనకుండా కట్టుదిట్టం చేశారు. అంతేకాకుండా ప్రతిపక్ష పార్టీ హోదాలో ఎమ్మెల్యేల కాళేశ్వరం బ్యారేజ్ సందర్శనలో భాగంగా నగరానికి విచ్చేసిన కేటీఆర్ ను కలిసేందుకు సుధారాణి చేసిన ప్రయత్నాలు కూడా ఫలించలేదన్న ప్రచారం సాగుతోంది. తర్వాత ఆయనతో ఫోన్ కాల్ లో సంభాషించేందుకు సుధారాణి ప్రయత్నించినా కేటీఆర్ అవకాశం ఇవ్వలేదంటూ పార్టీ నాయకులు చెప్పుకొంటున్నారు.

## అటకెక్కిన అభివృద్ధి..

మేయర్ గా గుండా ప్రకాశ్ రావు ఉన్న సమయంలో కార్పొరేటర్లకు గుర్తింపు ఉండేదని, స్థానిక సమస్యలకు పరిష్కారం లభించేందని పలువురు చెప్పుకొంటున్నారు. నిబంధనల మేరకు కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి అభివృద్ధిని పరుగులు పెట్టించారు. జూన్ 2021లో మేయర్ గా సుధారాణి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజా సమస్యలు దేవుడెరుగు కనీసం కౌన్సిల్ సమావేశాలకు కూడా నోచుకోని పరిస్థితి నెలకొందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సుధారాణి కేవలం సమీక్షలకే పరిమితం కావడంతో క్షేత్ర స్థాయిలో అభివృద్ధి కుంటుపడిందన్న వాదన వినిపిస్తోంది. దీంతో అయిదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తరించి ఉన్న గ్రేటర్ లో బీఆర్ ఎస్ పార్టీ ప్రజాదరణ కోల్పోయిందన్న వాదనలు వినిపిస్తోంది. స్టేషన్ ఘన్ పూర్ లో కడియం శ్రీహరి వ్యక్తిగత ఇమేజ్ తోనే విజయం సాధించారంటున్నారు. సుధారాణి వ్యవహార శైలితో విసుగెత్తిన కొంతమంది సొంత పార్టీ కార్పొరేటర్లు ఆమెపై తిరుగు బాటు ప్రకటించారు. రహస్య సమావేశాలు నిర్వహించి ఆమెకు వ్యతిరేకంగా గళమెత్తారు.

## ఒంటరైన మేయర్..

బీఆర్ ఎస్ ప్రోటోకాల్ జాబితానుంచి మేయర్ గుండు సుధారాణి పేరు తొలగించడంతో పార్టీ అధికారిక కార్యకలాపాలకు ఆమెకు ఆహ్వానం అందడం లేదు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆమెకు గ్రీన్ సిగ్నల్ రావడంలేదు. దీంతో ఆమె పరిస్థితి నేడు రెంటికి చెడ్డ రేవడిగా మారింది. అటు బీఆర్ ఎస్ కొనసాగక, ఇటు కాంగ్రెస్ లో చేరకుండా ఏకాకిగా మారిందని పార్టీ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.

# భూమిని కాపాడుకుందాం..

**ఆ బాధ్యత మనందరిది**

**హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సమస్త ప్రాణకోటికి ఆధారమైన భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిక్తా పట్నాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్ తో పాటు పర్యావరణానికి పెనుముప్పును కలిగించే అనర్ధాలను నియంత్రించినప్పుడే ధరిత్రి బాగుంటుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గత నాలుగు నెలల నుంచి కలెక్టరేట్ లో ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించడంలో అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. ప్లాస్టిక్ నియంత్రణతో పాటు తడి, పొడి చెత్త నిర్వహణ పట్ల అవగాహన అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఆర్డీఏ ఆధ్వర్యంలో పర్యావరణ హితమైన సంచులను కలెక్టర్ చేతుల మీదుగా వివిధ శాఖల అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్ర, డీఆర్ఓ వైవీ.గణేష్, డీఆర్డీఓ నాగ పద్మజ, జిల్లా సంక్షేమ అధికారి కె.మధురిమ, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస రావు, వ్యవసాయ జేడీ రవీందర్ సింగ్, జిల్లా సహకార శాఖ అధికారి నాగేశ్వరరావు, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్.ప్రవీణ్ కుమార్, జిల్లా స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్ పసునూరి సంపత్ కుమార్,




ఇతర అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల తనిఖీ..

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టే పనులు నాణ్యతగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కాజీపేట మండల పరిధిలోని కాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు సోమిడిలోని ప్రభుత్వ పాఠశాల, హనుమకొండ న్యూ శాయంపేటలోని ప్రభుత్వ పాఠశాలలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్, కాజీపేట తహసిల్దార్ బావ్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ రాజయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నామినేషన్ వేసిన మేకల సుమన్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) నుంచి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా మేకల సుమన్ సోమవారం మొదటి సెట్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మా పార్టీకి చెప్పుల గుర్తు కేటాయించిందన్నారు. ధర్మం కోసం, న్యాయం కోసం, బహుజనుల రాజ్యాధికార సాధన కోసం మా పార్టీ పని చేస్తుందని వెల్లడించారు. అగ్రవర్ణ, మనువాదులకు మద్దతిచ్చే మతతత్వ భావజాలాన్ని ప్రజల్లో పెంపొందిస్తున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీలను ఓడించి దేశ ప్రజలను కాపాడాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పూసల సాయిబాబా, వరంగల్ జిల్లా అధ్యక్షులు కేడల ప్రసాద్, స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కొట్టె ఏసోబు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్కూరి సునీల్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బరిగెల బాబు, వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు రవి, మల్లికార్జున్, అరుణ్, శ్రావణ్, ప్రవీణ్, విష్ణు, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బపై అవగాహన సదస్సు



**వరంగల్ వాయిస్, టేకుమట్ల :** వడదెబ్బ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెలిశాల డాక్టర్ ఆశ జ్యోతి తగు సూచనలు చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా అధికంగా వేడి ఉష్ణోగ్రతలు నమోదవుతున్న సందర్భంగా మండలంలోని ఉపాధి కూలీలు, వ్యవసాయ కూలీలు, కార్మికులు ప్రజలు తమ పనులను ఉదయం 11 గంటల లోపు పూర్తి చేసుకోవాలని, సాయంత్రం నాలుగు గంటల తర్వాత మళ్లీ అవసరం మేరకు పనులను చేసుకోవాలన్నారు. ఎండలో తిరగకూడదని, ఎండ తీవ్రత ఉన్నప్పుడు తలకు గొడుగు, టోపీ తప్పనిసరిగా వాడాలని తెలిపారు. వదులైన తెల్లని దుస్తులు ధరించాలని, ఓరల్ హైడ్రేషన్ ద్రావణం, మజ్జిగ తాగాలన్నారు. వడదెబ్బ సోకిన వారికి తలనొప్పి, తల తిరగడం, తీవ్రమైన జ్వరం, మూత్ర విసర్జన తక్కువగా ఉంటాయని తెలిపారు. వడదెబ్బకు గురైన వారిని చల్లని ప్రదేశానికి చేర్చి వారిని చల్లటి నీటితో ముంచిన తడి గుడ్డతో శరీరం అంతా తుడుచుతూ శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీ కంటే తక్కువ స్థాయికి వచ్చేవరకు శరీరాన్ని తుడుస్తూ ఫ్యాన్ లేదా చల్లటి ప్రదేశాల్లో ఉంచాలన్నారు. అయినా, ఆరోగ్య పరిస్థితుల్లో ఆశించిన మార్పు లేకుంటే దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిశాల ఆదర్శ గ్రామ ఐక్య సంఘం సభ్యులు పాల్గొన్నారు. వీఓఏ సుమతి, సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.మధురిమ, హెచ్ఈఓ జమాలుద్దీన్,హెల్త్ అసిస్టెంట్ కేవీ.కృష్ణారెడ్డి, సతీష్, ఏఎన్ఎం కె.సంగీత, రాజ్యలక్ష్మి, ఆశా వర్కర్ కోమల, జే రమేష్, ల్యాబ్ టెక్నీషియన్ బుచ్చి బాబు, డీఈవో బొజ్జపల్లి రమేష్ పాల్గొన్నారు.

## టీజీ సెట్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని రాయపర్తి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు ఇటీవల నిర్వహించిన టీజీ సెట్ ఐదవ తరగతి ప్రవేశాల ఫలితాలలో నలుగురు విద్యార్థులు మాట్ల లిఖిత, చెన్న హర్షిత్, కోడెపాక నందిని, మాట్ల జమీను ప్రవేశ అర్హత సాధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు దొమ్మటి సారయ్య మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు మడికొండ విజయ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం



**వరంగల్ వాయిస్, పరకాల :** సంగెం మండలంలోని నల్లబెల్లి, బాలునాయక్ తండా, నార్లవాయి, ముమ్మిడివరం గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే సంగెం మండలంలోని పల్లారుగూడ, వీఆర్ఎన్ తండా, పోచమ్మతండా గ్రామాల కార్యకర్తల సమావేశంలోనూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంక్షేమం, అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మోడీ పథకాలకు ఆకర్షితులై తిరిగి వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంటా రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తూర్పు ఎమ్మెల్యే కాంటెస్టడ్ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు, 26వ డివిజన్ కాంటెస్టెడ్ అభ్యర్థి కూచన క్రాంతి కుమార్ తో తిరిగి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు డివిజన్ నాయకులు వంగరి కేశవ్, సామల శ్రీనివాస్, డాక్టర్ కె.హరిశంకర్, భోగ. నాగరాజు, వి.గిరిధర్, ఆడెపు.సుధాకర్, దేవులపెల్లి రాజేందర్, ముల్క సంపత్, శ్రీనివాస్, రాము, వంశీ, వడుప్ప జిల్లా నాయకులు టి.జ్ఞానేశ్వర్ సింగ్, పవన్, ప్రైవేట్ టీచర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చిందం ప్రకాష్, కె. శ్రీనివాస్, వంశీ, మహిళ నాయకురాలు కె.వనమాల, విజయ, కె. హారతి, భారతి, తన అనుచరులు సుమారు 100 మందితో కలిసి 26 వ డివిజన్ లోని గిర్మాజీ పేట్ బొడ్రాయి వద్ద కమలం గూటికి చేరారు. ఈ సందర్భంగా గంట రవి కుమార్ మాట్లాడుతూ దేశ సంక్షేమం, అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు. ప్రధాని మోడీ తోనే దేశ రక్షణ సాధ్యమని ప్రజలు, ముఖ్యంగా యువత నమ్ముతున్నారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని, వరంగల్ స్థానం నుంచి అరూరి రమేష్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లలో విజయం సాధిస్తుందని, మోడీ మూడోసారి ప్రధాని కావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన అనంతరం బీజేపీ మాజీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు, 26వ డివిజన్ కాంటెస్టెడ్ అభ్యర్థి కూచన క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పది సంవత్సరాల పాలనలో భారత్ సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తూ, ప్రపంచంలోనే భారత్ ను విశ్వ గురువుగా నిలుపుతున్నటువంటి తీరును, వారి సంక్షేమ పథకాలను బూతు స్థాయిలో ప్రతీ ఒక్కరికి చేరవేసే విధంగా పనిచేయాలన్నారు. 26వ డివిజన్, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని మరింత పటిష్ఠ పరిచేందుకు, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపుకోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ చేరికల కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం, సతీష్ షా, ఏవీవీ స్కూల్ రిటైర్డ్ హెడ్మాస్టర్ టి. వాసుదేవులు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్ కుమార్, జిల్లా నాయకులు వన్నాల వెంకటరమణ, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్, ఉపాధ్యక్షుడు గోకే వెంకటేష్, బీజేవైఎం అధ్యక్షుడు భరత్ వీర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండగట్టుకు హనుమాన్ మాలధారులు



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి దేవాలయ ప్రాంగణంలో సోమవారం హనుమాన్ దీక్ష భక్తులు ఇరుముడి కట్టుకున్న సందర్భంగా ఆలయంలో జై హనుమాన్ జై జై హనుమాన్ అంటూ హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఆలయ అర్చకులు పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష భక్తులకు ఇరుముడి కట్టారు. ఆలయంలో భక్తులు ప్రజలు హనుమాన్ జయంతికి ముందు రోజు జై హనుమాన్ జై జై హనుమాన్ నినాదంతో రఘునాథపల్లి నుంచి కొండగట్టు పుణ్యక్షేత్రానికి వెళ్లారని వారికి స్వామి వారి కృప ఉంటుందని పూజారి తెలిపారు .ఈ కార్యక్రమంలో మాలధారణ వేసుకున్న స్వాములు కందుల అనిల్ కుమార్, కొన్నే సతీష్, కోళ్ల సందీప్, పెర్నె అనిల్, శ్రీ మహాదేవ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా, బచ్చు చిరంజీవి గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, ఎంపీటీసీ సభ్యురాలు పేర్ని ఉషా రవి దంపతులు, పద్మశాలి యువజన సంఘం జిల్లా నాయకులు కరీం, కొండ ప్రదీప్ కుమార్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మడికొండ బ్రదర్స్



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, దొమ్మటి సాంబన్న సమక్షంలో పరకాల పట్టణ మున్సిపల్ ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ మా పుట్టిన ఇల్లు అని వైయస్సార్ అంటే ఎనలేని అభిమానమని, కొంతమంది నాయకులు మాకు కలబొల్లి మాటలు చెప్పి పార్టీ మారడానికి కారణమయ్యారని మడికొండ బ్రదర్స్ తెలిపారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. మేము ఎప్పటికైనా కాంగ్రెస్ విధేయులమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాకు ఎలాంటి బాధ్యత అప్పజెప్పిన కాంగ్రెస్ పార్టీ విధివిధానాలకు లోబడి పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గన్నోజు శ్రీనివాస చారి, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు సోదా రామకృష్ణ, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొజ్జం రమేష్, బొల్లె భిక్షపతి,పర్నెం తిరుపతిరెడ్డి, కొండేటి కొమురారెడ్డి, వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కవల పిల్లలు

### బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు శివ కుమార్



**వరంగల్ వాయిస్, గీసుగొండ :** గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు బిల్లా రమేష్ ఆధ్వర్యంలో మొగిలిచెర్ల, రెడ్డిపాలెం పరిధిలో ఉన్నటువంటి పోలింగ్ బూత్ లలో వరంగల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తూ, డోర్ స్టిక్కర్లు వేస్తూ, పాంప్లెంట్ పంచుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకువెళుతూ సుడిగాలి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్ మాట్లాడుతూ మొన్న జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికలలో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని పదేపదే బహిరంగ సభలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం మూలంగా బీజేపీకి తెలంగాణ రాష్ట్రంలో చాలా నష్టం జరిగిందన్నారు. కానీ, ముమ్మాటికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ రాష్ట్రంలో కవల పిల్లల లాంటివని ఎద్దేవా చేశారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరు రమేష్ ఏ నియోజకవర్గానికి పోయిన ఆ నియోజకవర్గ ప్రజలు పార్టీలకు అతీతంగా బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలలో 12 ఎంపీ సీట్లు బీజేపీ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆడెపు రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కామగోని రఘుపతి, డివిజన్ నాయకులు, లెంకలపల్లి స్వామి, రాధారపు మల్లికార్జున్, కునమల్ల రవి, అప్పని సాగర్, నమతా బాజీ రామకృష్ణ, నరిసెట్టి చంద్రమౌళి, గణిపాక స్వామి, కార్యకర్తలు, సానుభూతిపరులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ అభ్యర్థి విజయమే కాంగ్రెస్ లక్ష్యం



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కావ్య విజయం లక్ష్యంగా ప్రతి కార్యకర్త నాయకులు పనిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ పటేల్, జడ్పీటీసీ సభ్యులు బొల్లం అజయ్ మణికంత, మారుజోడు రాంబాబు, మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ అన్నారు సోమవారం మేకలు గట్టువెల్లి, రఘునాథపల్లి, మండల్ గూడెం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం విచ్చేయాలని వారు కోరారు. రానున్న రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అందుబాటులోకి వస్తాయని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం జరుగుతుందని వివరించారు. ఆగస్టు 15న రైతులకు రుణమాఫీ ఏకకాలంలో అమలు చేయడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఈనెల 24న బుధవారం వరంగల్ లో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్కాపురం లక్ష్మయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు మహమ్మద్ బోస్మియా, గాదె మహేందర్ రెడ్డి, యు.రవి, ఎంపీటీసీ పేర్ని ఉషా రవి, సింగిల్ విండో చైర్మన్ చీమలపాటి రవీందర్, జి.కదారి రవి, రంగు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి

### కార్పొరేటర్ విజయశ్రీ రజాలి



**వరంగల్ వాయిస్, కాజీపేట :** మడికొండలో ఈ నెల 24న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న భారీ బహిరంగ సభను విజయంతం చేయాలని 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి ప్రజలకు పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు, హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలతో కాజీపేట 63వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం డివిజన్ అధ్యక్షుడు పోగుల సంతోష్ అధ్యక్షతన స్థానిక కార్పొరేటర్ విజయశ్రీ రజాలి నివాస గృహంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెల 24న టీపీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మడికొండలో ఈ నెల 24న నిర్వహించే సభకు వస్తున్నారని 63వ డివిజన్ నుంచి అత్యధిక సంఖ్యలో సభకు కార్యకర్తలను, అభిమానులను, ప్రజలను తరలించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ విజయ శ్రీ రజాలి మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని కాజీపేట 63వ డివిజన్ నుంచి అత్యధిక సంఖ్యలో భారీగా తరలించాలని అందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహమ్మద్ అంకూస్, సీనియర్ నాయకులు సయ్యద్ రజాలి, కాసు ఇన్నారెడ్డి, బక్కతట్ల మోహన్, క్రాంతి భరత్, పాషా, జనార్ధన్, స్థానిక ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య



**వరంగల్ వాయిస్, ములుగు :** విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య అన్నారు. ఈనెల 24న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్ష ఫలితాలు విడుదలవుతున్న దృష్ట్యా మానసిక ఒత్తిడికి లోను కాకూడదని, పరీక్షలో ఫెయిల్ అయితే తిరిగి మళ్లీ పరీక్ష రాసి పాస్ అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకూడదని, విద్యార్థులు మనో ధైర్యంతో మానసిక ఒత్తిడిని జయించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరైనా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురైనట్లయితే వారు జిల్లాలో అందిస్తున్న టెలి మానస సేవలను ఉపయోగించుకోవాలన్నారు. ములుగు జిల్లా ఆస్పత్రిలో మానసిక ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. కౌన్సిలింగ్ సేవలు ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పరీక్ష ఫలితాల పట్ల వారిని మానసిక ఒత్తిడికి గురి చేయవద్దన్నారు. పిల్లల పట్ల వారు బాధ్యతాయుతంగా ఉండి వారికి మనోనిబ్బరాన్ని, ధైర్యాన్ని, కలిగించాలని, టేలి మానస టోల్ ఫ్రీ నెంబర్ ను ఉపయోగించుకోవాలని తెలిపారు.

## వివేకానంద పాఠశాలలో ఓటరు ప్రతిజ్ఞ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మేము ఓటేస్తాం.. మా విద్యార్థులను కూడా వారి తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల చేత మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో ఓటు వేయాలని ప్రోత్సహించే విధంగా కృషి చేస్తామంటూ నక్కలగుట్ట వివేకానంద పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ 30 రోజులపాటు ఓటింగ్ శాతం పెంచే విధంగా నగరంలో చేస్తున్న ఓటర్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ పాక వెంకటేశ్వర్లు అధ్యక్షతన సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. టీచర్ల మాట విద్యార్థులకు బ్రహ్మ వాక్కని, వారు చెప్పినది తప్పకుండా పాటిస్తారని, మే 13న జరిగే పార్లమెంట్ ఎలక్షన్లలో విద్యార్థుల తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తప్పక ఓటు వేసే విధంగా టీచర్లు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాక పద్మ, అనిత, షబానా బాను, శ్రీనివాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా బాణాల శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన బాణల శ్రీనివాస్ భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి బీసీల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని తెలిపారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రావు పద్మ, పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విజయ్ చందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ ఆర్పీ జయంతులాల్, పరకాల పట్టణ ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి, నడికూడ మండల నాయకులు, రాయపర్తి గ్రామ బీజేపీ నాయకులు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీఆర్ఎస్ అభ్యర్ధి సుధీర్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ ను అత్యధిక ఓట్లతో గెలిపించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. హనుమకొండలోని వరంగల్ కలెక్టరేట్ లో నామినేషన్ దాఖలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ కు మద్దతుగా డివిజన్ నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉండి అధికారం అనుభవించిన అరూరి రమేష్, కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యను ఓడించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ కార్యదర్శి వనం కుమార్, మరుపల్ల గౌతం, శెట్టి మోహన్, సాదుల రంజిత్, వంగరి సురేష్, పోలేపాక రాజన్ బాబు, గజ్జి సాంబయ్య, చీర రమేష్, టంటం నరసింహ, కళ్యాణపు వెంకటేశ్వర్లు, మంద బాబు, నరిగే సదానందం, సామల బాబు, కొలుపుల చంద్రకళ, ఎండీ వహీదా, ఆవునూరి సునీత, మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమన్వయంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం




**వరంగల్ వాయిస్, పరకాల :** మండల పరిధిలోని మల్లక్క పేట గ్రామ పంచాయతీ గ్రామ సభ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో అన్ని శాఖల గ్రామ స్థాయి అధికారులు హాజరై తమ శాఖకు సంబంధించిన ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వారి సమస్యలను తెలుపగా సాధ్యమైనంత వరకు అతి త్వరలో సమస్యలు పరిష్కారం చేస్తామని ఎంపీడీఓ హామీ ఇచ్చారు. అలాగే గ్రామసభకు హాజరు కాని ఏఈఓ, లైన్ మెన్, రేషన్ డీలర్, ఆర్ డబ్ల్యూఎస్ మొదలగు అధికారులపై తదుపరి చర్యల కోసం జిల్లా కలెక్టర్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఓరుగంటి శైలజ, ఏపీఓ ఇందిర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి, శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, వీఓ, సీఏలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు తిక్క పాల్, వాడికి మధుకర్ గంగోజుల విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం కావ్యకు ఆర్ఎంపీల మద్దతు



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని వారి స్వగృహంలో పరకాల ప్రాంత ఆర్ఎంపీ డాక్టర్ల సంఘం మర్యాదపూర్వకంగా కలిసి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యకు మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమం పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ పెద్దలు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గన్నోజు శ్రీనివాస్ చారి, ఆర్ఎంపీ డాక్టర్లు సంఘం అధ్యక్షుడు దొమ్మటి బాబురావు, ప్రధాన కార్యదర్శి జి. సర్వేశం, ఎండీ యాకుబ్, ఉపాధ్యక్షుడు సదన్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.కుమార్, కమిటీ సభ్యులు కడప రాజ్ కుమార్, డి.మహేందర్, డి.రమేష్, ఎం.నాగరాజ్, ఎండీ పాషా, డి.శ్రీధర్, పి.ప్రశాంత్, కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలోని 306 బూత్ లో బూత్ అధ్యక్షుడు బాసని నవీన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ మండల కో ఆర్డినేటర్ నరహరిశెట్టి రామకృష్ణ హాజరై ఇంటింటి ప్రచారం చేశారు. మే 13న జరగబోవు లోక్ సభ ఎన్నికలలో బీజేపీ తరపున పోటీ చేస్తున్న అరూరి రమేష్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పురాజు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కానుగుల నాగరాజు, సీనియర్ నాయకులు బాసని విద్యాసాగర్, బూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి, బాసాని నవీన్, కోమటి రాజశేఖర్, మేకల సుమన్‌పాల్గొన్నారు.

## ప్రధాని మోడీకి మతి భ్రమించింది



వరంగల్ వాయిస్, హనుమకొండ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీకీ మతి భ్రమించిదని అందుకే ఎన్నికల ప్రచార సభల్లో హిందూ ముస్లిముల మధ్య వైషమ్యాలు పెంచి రాజకీయ లబ్ధిని పొందాలని చూస్తున్నారని తెలంగాణ మైనార్టీ సంక్షేమ సమాఖ్య (టీఎండబ్ల్యూఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ఆఖీల్ పాషా విమర్శించారు. సుబేదారి లోని సంఘం కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేస్తూ రాజస్తాన్ లోని జాలోర్ జరిగిన ప్రచార సభలో నరేంద్ర మోడి మాట్లాడుతూ కాంగ్రెస్ గెలిస్తే మీ సంపదను ముస్లింలకు పంచేస్తారని హిందువులను రెచ్చకొట్టి మరోసారి ప్రధానమంత్రి కావాలని కలలు కంటున్నాడని దుయ్యబట్టారు. పది సంవత్సరాల నుంచి ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్ర మోడి దేశ ప్రజలు ఏమీ చేశాడో చెప్పుకోవటానికి ఏమీ లేక మత రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రామమందిర నిర్మించాను, కృష్ణా మందిరం నిర్మిస్తాను అంటూ దేశాన్ని మనుధర్మం వైపు తీసుకెళు న్నారాన్నారు. ఈ ఎన్నికల్లో తన ఇమేజ్ తగ్గడం, ఎన్డీయే కూటమి ఓటమి ఖాయమని అర్థమైన మోడీ మతాల మధ్యన చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న మూరు?డు అని మహమ్మద్ అఖిల్ పాషా విమర్శించారు.

## సీఎం రేవంత్ సభను జయప్రదం చేయాలి

### కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** ఈనెల 24న హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ పిలుపునిచ్చారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన 6గ్యారంటీలలో 5గ్యారంటీలను అమలు చేసిందన్నారు. కేంద్రంలో 10ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్పితే తెలంగాణ రాష్ట్రానికి, వరంగల్ జిల్లాకు చేసింది శూన్యమని అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పార్లమెంట్ ఎన్నికల్లో సైనికుల పని చేయాలన్నారు.మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ లింగాల వెంకటరమణ గౌడ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి భిక్షం గౌడ్, నల్లమాస సమ్మయ్య గౌడ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జలగం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బసనబోయిన రాజేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, మహిళా మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, ఎస్టీ, బీసీ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, దీకొండ మధు గౌడ్, బచ్చలి లక్ష్మణ్, కాంగ్రెస్ మండల నాయకులు వెంకట్ రెడ్డి, దేవరకొండ శ్రీనివాస్, జక్కుల రాం రెడ్డి, బాలకృష్ణ, మల్లారెడ్డి, ఎనగందుల శ్రీనివాస్, మూల రాజు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# హిందుత్వ ఫాసిస్ట్ బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించండి

### సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నేత గంగుల దయాకర్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** దేశంలో హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ఫాసిస్టు విధానాలను అమలు చేస్తున్న బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గంగుల దయాకర్ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని ఖిలా వరంగల్ పడమరకోట చమన్ సెంటర్ లో సీపీఐ ఎంఎల్ పార్టీ 55వ ఆవిర్భావ దినోత్సవం, ప్రపంచ ప్రథమ సోషలిస్టు రాజ్య నిర్మాత కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి ఉత్సవాల సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు జెండా ఎగురవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి న్యూ డెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా జిల్లా నాయకులు గంగుల దయాకర్, పీడీఎస్ యూ రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షుడు తీగల జీవన్ మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో భారతీయ జనతా పార్టీ మోడీ ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఫాసిస్టు విధానాలను అమలు చేస్తున్నదని వారన్నారు. రాజ్యాంగ సంస్థలను ధ్వంసం చేసి ప్రభుత్వ సంస్థలను ఉపయోగించుకుని ప్రజాస్వామిక నియంతృత్వ విధానాలతో విప్లవకారులు, ఇతర ప్రజాస్వామిక , ప్రతిపక్ష పార్టీలపై




అక్రమ కేసులు అణచివేతలు కొనసాగిస్తుందని వారు విమర్శించారు. మోడీ ప్రభుత్వం రైతాంగ ఉద్యమ నాయకులకు ఇచ్చిన కనీస మద్దతు ధర హక్కు చట్టం, రుణమాఫీ, అక్రమ కేసులు ఎత్తివేత మొదలగు వాటిపై కప్పదాటు విధానాలను అనుసరించిందని విమర్శించారు. బడా కార్పొరేట్ దోపిడీదారులకు, సామ్రాజ్యవాదులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించి దోపిడి వర్గాల ఏజెంట్ గా మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని విమర్శించారు. రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, దాని మిత్రపక్షాల కూటమిని ఓడించాలని ప్రజలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా నాయకులు గంద్రతి హరిబాబు, ఇనుముల కృష్ణ, వీరన్న, గద్దల ప్రభాకర్, రాజు, ఎండీ అక్బర్, బండి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** 45వ ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక,వరంగల్, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం దేవునూర్ గ్రామ యువత కలిసి ఇనుపరాతి గట్టు సందర్శన ,అడవిలో నడకను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన హనుమకొండ జిల్లా డీఎఫ్ఓ లావణ్య, ఫారెస్ట్ ఆఫీసర్ భిక్షపతిలకు వారు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ధర్మసాగర్ చెరువు పరిసరాలలో, పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ, దేవునూరు యువత ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల ఏరివేత కార్యక్రమం నిర్వహించి గ్రామ పంచాయితీ వారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఎన్.మహేష్ మాట్లాడుతూ ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా వరంగల్ నుంచి హరిత సంస్థ సభ్యులు వచ్చి ధర్మసాగర్ చెరువు పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరివేత కార్యక్రమం చేయడం ఆదర్శనీయమని అన్నారు. మనందరిని కాపాడే ఈ భూమాతను వివిధ రకాల కాలుష్యాల నుంచి కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మహేష్ ను సంస్థ సభ్యులు పర్యావరణ హిత జ్ఞాపికతో సత్కరించారు. అలాగే, ధర్మసాగర్ ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో



ప్రధానోపాధ్యాయుడు వెంగాల మురళి ఆధ్వర్యంలో ఎంఈఓ వేంకటేశ్వర రావు ముఖ్య అతిథిగా విధ్యార్థులకు ధరిత్రీ దినోత్సవం సందర్భంగా ఉపన్యాస పోటీలు, అవగాహన సదస్సు నిర్వహించి ప్రతిభను కనబర్చిన విధ్యార్థులకు బహుమతులు అందజేశారు. స్కూల్ లో పనస చెట్టు నాటి ప్రధానోపాధ్యాయులకు పర్యావరణానికి సంబంధించిన జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక అధ్యక్షుడు కాజీపేట పురుషోత్తం, ప్రధానకార్యదర్శి టి.శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షుడు పిట్టల రవిబాబు, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ అధ్యక్షులు ఇందారం నాగేశ్వరరావు, ఎస్పీ కమలాకర్ స్వామి, శివరతన్ సింగ్ పాల్గొన్నారు.

## ఘనంగా జడల చంద్రశేఖరం పదవీ విరమణ సన్మాన సభ



**వరంగల్ వాయిస్, పర్వతగిరి:** మండలంలోని చింత నెక్కొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జడల చంద్రశేఖరం పదవీ విరమణ సన్మాన మహెూత్సవ సభ సోమవారం ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగింది. ఈ సభకు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు చిదురాల సుదర్శన్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల నోడల్ ఆఫీసర్ గాయపు లింగారెడ్డి, ఏనుగల్ కాంప్లెక్స్ ఇంచార్జి హెచ్ఎం హేమావతి, చింత నెక్కొండ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు అంజయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనిత పాల్గొన్నారు. ఈ సమావేశంలో లింగారెడ్డి మాట్లాడుతూ స్కూలు ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లిన జడల చంద్రశేఖరం సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో స్కూలు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు ఝాన్సీ, నరసింహ రాములు, శ్రీనివాస్ నాగేశ్వరరావు, రాజకుమార్, వారి బంధువులు, మాజీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ పాల్గొన్నారు..

## చట్ట సభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** లోకసభ ఎన్నికల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు ప్రకటిస్తున్న తమ ఎన్నికల ప్రణాళికలలో చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల ను చేర్చాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. 77 సంవత్సరాల స్వాతంత్రానంతరం కూడా దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, పీడిత, తాడిత వర్గాలు అణచివేతకు గురవుతున్నారన్నారు. బీసీలు సామాజికంగా ఆర్థికంగా, రాజకీయంగా, విద్య, వ్యాపార, వాణిజ్య మొదలైన అన్ని రంగాల్లో వెనుకబడి ఉండటానికి రాజ్యాధికారంలో సరైన వాటా లేకపోవడమే ప్రధానమైన కారణమన్నారు. దేశ జనాభాలో 56 శాతానికి పైగా ఉన్న బీసీలు చట్టసభలలో సరైన ప్రాతినిధ్యానికి నోచుకోలేదన్నారు. దేశవ్యాప్తంగా బీసీ కులగణన జరగాలని, చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లుకేటాయించాలని అనేక ఉద్యమాలు జరుగుతున్నా కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం శోచనీయమన్నారు. బీసీ ఉద్యమాలను గమనించి ప్రధాన రాజకీయ పార్టీలన్నీ తమ ఎన్నికల ప్రణాళికలలో బీసీల డిమాండ్స్ లు చేర్చాలని పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి 50 శాతం రిజర్వేషన్లు అమలు పరుస్తామని హామీలు ఇవ్వాలన్నారు. లేకుంటే బీసీల ఆగ్రహాన్ని చవి చూడవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా బీసీలు, అణగారిన వర్గాల ప్రజలందరూ చైతన్యంతో సంఘటితమై డిమాండ్ల సాధన కోసం రాబోవు కాలంలో లక్ష్యాలను సాధించేదాకా బలోపేతమైన ఉద్యమాలు నిర్మించేందుకు ఎలాంటి త్యాగాలకైనా సంసిద్ధం కావాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

# విప్లవోద్యమంతోనే పీడిత ప్రజలకు విముక్తి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** విప్లవోద్యమం ద్వారానే దోపిడీ, పీడన, అణచివేతల నుంచి తాడిత, పీడిత ప్రజలకు విముక్తి సాధ్యమని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా నాయకుడు పసునూరి రాజు అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా కేంద్రంలోని శివనగర్, ఖిలా వరంగల్ ప్రాంతాల్లో మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి, సీపీఐ (ఎంఎల్ )పార్టీ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శివనగర్, ఖిలా వరంగల్ ప్రాంతాల్లో జెండా గద్దెలపై ఎర్రజెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పసునూరి రాజు మాట్లాడుతూ దేశంలో సీపీఐ, సీపీఎం పార్టీలు అనుసరించిన రివిజనిస్టు, నయా రివిజనిస్టు విధానాలను వ్యతిరేకిస్తూ 1969 ఏప్రిల్ 22న చార్ ముజుందార్, తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి, చంద్ర పుల్లారెడ్డిల నాయకత్వంలో సీపీఐ (ఎంఎల్) పార్టీ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు వ్యవస్థ మార్పు కోసం, తాడిత, పీడిత ప్రజల రాజ్య స్థాపన కోసం జరిగిన పోరాటంలో వేలాదిమంది విప్లవకారులు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారుల తో మిలాకాత్ అయ్యి దేశ సంపదను దోచుకుంటున్నదని, ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి, ప్రజల మధ్య కుల,మత విద్వేషాలు రగిలించే చర్యలకు పూనుకుంటున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ లౌకిక వ్యవస్థకు భిన్నత్వంలో ఏకత్వానికి ప్రమాదకరంగా మారిన మోడీ ప్రభుత్వానికి ప్రజలంతా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ప్రజలంతా ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం, దోపిడీ పీడన లేని సమసమాజ స్థాపన కోసం విప్లవోద్యమంలో భాగస్వాములై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు, సీపీఐ ఎంఎల్, మాస్ లైన్ జిల్లా నాయకులు మైదంపాణి, డివిజన్ నాయకులు సాబిరీకానీ మోహన్, అమరేందర్, వెంకటేష్ ,సునీల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణితో సమస్యలకు సత్వర పరిష్కారం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన (18) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ తెలియజేశారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీనివాస్ కుమార్, డీఎంఅండ్ హెచ్ఓ అప్పయ్య, డీఎం సివిల్ సప్లై రాంపతి, ఎల్ డీఎం రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ చందర్, డీఈఓ పాణిని, ఇతర అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

## సీతారాం నాయక్‌ను ఎంపీగా గెలిపించాలి




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలో బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్ నామినేషన్ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 3000 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ స్టేడియం వద్ద నుంచి ముత్యాలమ్మ గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముత్యాలమ్మ గుడి వద్ద కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిరణ్ రిజుజ, బజేపీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎంపీ గరికపాటి రాంమోహన్ రావు, బీజేపీ ఎంపీ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మూర్తినేని ధర్మారావు పాల్గొన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి బీజేపీ తరపున పోటీ చేస్తున్న ప్రొఫెసర్ సీతారాం నాయక్ నామినేషన్ కు వచ్చిన బీజేపీ నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ క్యాబినెట్ లో న్యాయశాఖ మంత్రిగా తాను పనిచేస్తున్నానని, అలాగే ఇక్కడికి మోడీ సందేశాన్ని తీసుకువచ్చానని అన్నారు. మహబూబాబాద్ ఆదివాసీలకు, వెనుకబడిన తరగతులకు, వ్యాపార వర్గాలకు, మహిళలకు, యువతకు మోడీ తరుపున నమస్కారాలు తెలిపారు. అనుభవజ్ఞుడు, మేధావి ప్రొఫెసర్ సీతారం నాయక్ ను భారీ మెజార్టీ గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. దేశం మొత్తం బీజేపీ హవా నడుస్తుందని, తెలంగాణలో కూడా బీజేపీ హవాను చూపించాలన్నారు

# ‘ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం.. భూగోళాన్ని పరిరక్షిద్దాం’

### పర్యావరణవేత్త రతన్ సింగ్ ఠాకూర్




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఏవీవీ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, భూమి కాలుష్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాకూర్ విచ్చేసి మాట్లాడుతూ భూమిని మన స్వార్థ ప్రయోజనాల కోసం మనుషులు సహజ వనరులు వినియోగం అదుపు తప్పడం, విచ్చలవిడిగా ఖనిజాలను వెలికితీయడం, భూ కాలుష్యం, వాయు కాలుష్యం, జల కాలుష్యం ఎక్కువై మనం పీల్చే గాలి నీరు, పండించే పంట తీవ్ర కాలుష్యానికి గురవుతుందని తెలిపారు. దీంతో పర్యావరణంలో మార్పులు వస్తున్నాయని, భూతాపం పెరుగుతుందన్నారు. దీనివల్ల కాలాలలో మార్పులు వచ్చి ఎండాకాలం ఎక్కువ ఎండలు కొట్టి వర్షాలు పడడం, వర్షాకాలంలో వర్షాలు పడక ఎండలు కొట్టడం, రకరకాల మార్పుల ద్వారా ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని తెలిపారు. ఇది ఇలాగే కొనసాగితే భావితరాలు మనుగడ ఎంతో కష్టమనిమ ముఖ్యంగా ఈ సంవత్సరం దరిత్రి సదస్సు ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్ అనే అంశాన్ని తీసుకొని ప్లాస్టిక్ పై యుద్ధాన్ని ప్రకటించింది. దీని ద్వారా 75 మైక్రాన్ల కన్నా తక్కువ గల ప్లాస్టిక్ నిషేధించి భూగోళాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎంతో ఉందన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కలిగించి భావితరాలను కాపాడాలని సూచించారు. అనంతరం కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి వలంటీర్లు పర్యావరణం పై ప్రజలను చైతన్య పరచాలని, అలాగే పర్యావరణ పరిరక్షణ చేస్తామని వలంటీర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం విజిలెన్స్ కమిటీ మెంబర్ కాళిదాసు, వరంగల్ వినియోగదారుల సంఘం కార్యదర్శి సర్వేశం, రాజు, వలంటీర్లు పాల్గొన్నారు.

## రైతులు నష్టపోకుండా చూడండి



**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** దేవురుప్పల మండలంలో నిన్న కురిసిన అకాల వర్షాల నేపథ్యంలో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాతో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి ఫోన్ లో మాట్లాడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రైతుల ఎవరు నష్టపోకుండా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లుల వద్ద దిగుమతులు త్వరగా వేగంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆమె ఆదేశించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రానికి చెందిన మామిడి శ్రీనివాసులు నిన్న రాత్రి గుండెపోటుతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతి ప్రస్తుత ఎమ్మెల్సీ సరికొండ మధుసూదనాచారి వారి నివాసానికి చేరుకొని వారి చిత్రపటానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోడిశెట్టి గణేష్, మెరగొత్తి కరుణాకర్, గిద్దమారి రామన్న తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్‌కు తరలిన శ్రేణులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఆదేశానుసారం 22వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మావురపు గీతా విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మారపల్లి సుధీర్ కుమార్ నామినేషన్ కు 22వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శివ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు తరలి వెళ్లారు.

## స్మార్ట్ సిటీ పనులు వెంటనే పూర్తి చేయండి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. వరంగల్ పరిధిలోని పలు ప్రాంతాలలో సోమవారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కరీమాబాద్ దసరా రోడ్డు, గవిచర్ల క్రాస్ రోడ్ వద్ద స్మార్ట్ సిటీలో భాగంగా కొనసాగుతున్న పనులను కమిషనర్ పరిశీలించి వేగంగా పూర్తి చేయాలన్నారు. నాయుడు పెట్రోల్ పంప్ వద్ద జంక్షన్ అభివృద్ధి పనులను మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం రోడ్ ప్రధాన రహదారి ప్రాంతం లో నిర్మిస్తున్న గ్రాండ్ ఎంట్రన్స్ పనులను కమిషనర్ పరిశీలించారు. కొనసాగుతున్న ఉర్సు ట్యాంక్ బండ్ పనుల పురోగతిని స్మార్ట్ సిటీ ప్రతినిధులను అడిగి తెలుసుకొని వేసవి కాలంలోగా పూర్తి చేసేలా చూడాలన్నారు. అంతకు ముందు ఇదే ప్రాంతంలో కొనసాగుతున్న 5 ఎంఎల్ డీఎస్ టీపీ ప్లాంట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి మురుగునీటి శుద్దీకరణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, హెచ్ఓ రమేష్, ఈఈలు శ్రీనివాస్, సంజయ్‌కుమార్, డీఈలు రవికిరణ్, సారంగం, కృష్ణమూర్తి, ఏఈ మోజామిల్, శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, శానిటరీ ఇన్ స్పెక్టర్ వెంకన్న, స్మార్ట్ సిటీ ప్రతినిధులు ఆనంద్ ఓలేటి, శ్రీనివాస రాజు పాల్గొన్నారు.



# రావు రమేశ్ ప్రధాన పాత్రలో ..

తమిళ, మలయాళ, హిందీ క్యారెక్టర్ నటులు తెలుగు పరిశ్రమను ఏలుతున్న ఈ సమయంలో తెలుగు నటులు తమ ప్రాతినిధ్యాన్ని నిలబెట్టుకోవాలంటే ఎంతో కష్టపడాలి, వైవిధ్యం చూపించాలి. అలా నిలబెట్టుకున్న నటుల్లో రావు రమేష్ ని ప్రథమంగా చెప్పుకోవచ్చు. ఎంతమంది ఎన్నివిధాలుగా పోటీగా వున్నా, రావు రమేష్ తనదైన శైలిలో, తనదైన మాటలు, హావభావాలతో తెలుగు ప్రేక్షకులని రంజింపచేస్తూ, తనకుంటూ ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారు. అటువంటి రావు రమేష్ చిన్న పాత్రల దగ్గర నుండి, ప్రతినాయకుడిగా, క్యారెక్టర్ నటుడిగా తెలుగు ప్రేక్షకులకి ఎంతో వినోదం పంచారు, ప్రేక్షకులకి ఎంతో దగ్గరయ్యారు. అయితే ఇప్పుడు దర్శక నిర్మాతలు రావు రమేష్‌ని దృష్టిలో పెట్టుకొని కథలు రాసుకుంటూ అతన్ని ప్రధాన పాత్రలో చూపించి ప్రేక్షకులకి నూటికి నూరు శాతం వినోదాన్ని అందించటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో మొదటి ప్రయత్నంగా 'మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం' సినిమా పూర్తయింది, విడుదలకి సిద్ధంగా వుంది. ఇందులో రావు రమేష్ ప్రధాన పాత్ర పోషిస్తే, లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. ఆ సినిమా తరువాత దర్శకుడు మారుతి టీమ్ ప్రొడక్ట్ మరియు వానరా సెల్యూలాయిడ్ సంయుక్త నిర్మాణంలో రావు రమేష్ ప్రధాన పాత్రలో ఇంకొక సినిమా ఈరోజు ప్రారంభం అయింది. అంకిత్ కొయ్య, విశాఖ ధిమన్ ఇందులో జంటగా నటిస్తుండగా, బాల సుబ్రహ్మణ్యమ్ దర్శకుడు, ఎ విజయ్ పాల్ రెడ్డి నిర్మాత. ఈ సినిమా పేరు 'బ్యూటీ' అని పెట్టారు. ఈ చిత్ర పూజా కార్యక్రమాలు హైదరాబాద్ లోని ఫిలింనగర్ దైవ సన్నిధానంలో ఈరోజు జరిగాయి. దర్శకుడు మారుతి క్లాప్ కొట్టగా, మరో దర్శకుడు బుచ్చిబాబు కెమెరా స్విచ్ ఆన్ చేశారు.

# ఫస్ట్‌లుక్ పై భారీ స్పందన



సూపర్‌స్టార్ రజనీకాంత్ సెన్సేషనల్ డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ కాంబినేషన్‌లో ఒక చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. రజనీ 171 వ సినిమాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానరుపై నిర్మాత కళానిధి మారన్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించనున్నారు. ఇప్పటికే ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను నిర్మాణ సంస్థ విడుదల చేయగా, రజనీకాంత్ అభిమానులతో పాటు ప్రేక్షకుల నుంచి విశేష స్పందనను రాబట్టుకుంది. సినిమా టైటిల్‌ను విడుదల చేయనున్నట్లు లోకేశ్ తన సోషల్ మీడియాలో తెలపడంతో నెట్టింట ఇప్పుడు ఈ వార్త బాగా హల్‌చల్ అవుతోంది. తాజాగా ఈ చిత్రంలో కింగ్ నాగార్జున కీలక పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో మునుపెన్నడు చూడని మల్టీస్టారర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఇప్పటికే రానా, దల్కర్ సల్మాన్ ఇందులో కనిపించబోతున్నట్లు తెలుస్తుండగా ఇటీవలే సీనియర్ నటి శోభన, శృతిహసన్ కూడా ఈ చిత్రంలో భాగమవుతునట్లు వార్తలు వినిపిస్తుండడంతో ఈ సినిమాపై రోజురోజుకు అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి.



# నా చెయ్యి పట్టుకోవే పాట విడుదల

వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'శబరి. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో మే 3న సినిమా విడుదల అవుతోంది. తాజాగా 'నా చెయ్యి పట్టుకోవే అంటూ సాగే పాటను విడుదల చేశారు. అయితే.. 'శబరి'ని పాన్ ఇండియా రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో ఈ పాటను సైతం తెలుగుతో పాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళం... ఐదు భాషల్లో విడుదల చేశారు. 'శబరి'కి గోపీసుందర్ సంగీతం అందించారు. ఆయన స్వరపరిచిన బాణీకి తెలుగులో రహమాన్ సాహిత్యం అందించారు. ఈ పాటను అమృతా సురేష్ పాడగా 'శబరి మ్యూజిక్' ఛానల్ ద్వారా సాంగ్ విడుదలైంది. సినిమాలో వరలక్ష్మీ శరత్ కుమార్ కుమార్తెగా నటించిన నివేక్షపై కొడైకెనాల్ కొండల్లో అందమైన ప్రదేశాల్లో ఈ పాటను తెరకెక్కించారు. తల్లీ కూతుళ్లు ఇద్దరూ విహార యాత్రకు వెళ్లే సమయంలో పాట వస్తుందని విజువల్స్ చూస్తుంటే అర్థం అవుతోంది. నా చెయ్యి పట్టుకోవే...' సాంగ్ విడుదలైన సందర్భంగా నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మాట్లాడుతూ... 'ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించిందన్నారు. వరలక్ష్మీ శరత్ కుమార్ నటన చిత్రానికి ప్రధాన ఆకర్షణగా ఉండబోతోందని.. తల్లిగా ఆమె నటించిన తీరు, కుమార్తె కోసం పడే తపన ప్రతి ఒక్కరినీ కదిలిస్తుందన్నారు. వరలక్ష్మీ శరత్ కుమార్ తొలిసారి ఓ ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేశారని. తల్లీ కుమార్తె మధ్య సన్నివేశాలు అందర్నీ ఆకట్టుకుంటయ్యన్నారు.

# కొంతమందికి ఆ అవకాశం లభిస్తుంది

**బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్**

ఆపరేషన్ వాలెంటైన్'తో తెలుగువారికి పరిచయమైన బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులు చేస్తున్న ఆమె .. రామ్‌చరణ్‌ను తాను ఎంతగానో అభిమానిస్తున్నట్లు చెప్పారు. 'చరణ్ అంటే నాకెంతో ఇష్టం. డ్యాన్స్ అద్భుతంగా ఉంటుంది. ఎప్పటి నుంచో ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలని అనుకుంటున్నా. నా తదుపరి తెలుగు సినిమా ఆయనతోనే ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. 'బడే మియా ఛోటే మియా' కోసం వయసులో తనకంటే 30 ఏళ్లు పెద్దవాడైన అక్షయ్ కుమార్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ఆమె స్పందించారు. 'ఈ విషయంపై ప్రతి ఒక్కరికీ విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. వయసులో పెద్దవారైన పలువురు స్టార్ హీరోలతో కలిసి నటించడానికి నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. ఎందుకంటే, స్టార్స్‌తో స్క్రీన్ షేర్ చేసుకున్నప్పుడు ఎక్కువ మంది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించవచ్చు. అక్షయ్ కుమార్ సూపర్ స్టార్. ఆయనతో వర్క్ చేయడాన్ని నేనెంతగానో ఎంజాయ్ చేశా. ఎంతోమంది ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలనుకుంటారు. కొంతమందికి మాత్రమే ఆ అవకాశం లభిస్తుంది. తమ చిత్రాల్లోకి నటీనటులుగా ఎవరిని తీసుకోవాలనేది పూర్తిగా దర్శకుల నిర్ణయం. కాబట్టి దాని గురించి నేను పెద్దగా మాట్లాడాలనుకోవడం లేదు. అగ్ర నటులతోనే కాకుండా యువ హీరోల చిత్రాల్లోనూ నటించాలనుకుంటున్నా' అని ఆమె తెలిపారు. 2017లో మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుచుకున్నారు మానుషి చిల్లర్. అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'సామ్రాట్ పృథ్వీరాజ్'తో ఆమె తెరంగేట్రం చేశారు. 'ది గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ', 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రాల్లో నటించారు. సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన 'కబీర్ సింగ్'లో హీరోయిన్‌గా తొలుత తనకే అవకాశం వచ్చిందని.. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ వదులుకున్నట్లు తెలిపారు.



# పది మంది.. 11 సెట్ల నామినేషన్లు





**తొలి నామినేషన్ వేసిన కడియం కావ్య**

**మాజీ మంత్రి ఎర్రబెల్లితో వచ్చి సుధీర్ కుమార్ నామినేషన్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలకు జరుగనున్న ఎన్నికలకు నామినేషన్ల పర్వం సోమవారం నాలుగో రోజుకు చేరుకుంది. వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలో వరంగల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, మహబూబాబాద్ కలెక్టరేట్ లో మహబూబాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నామినేషన్లను స్వీకరించారు. గడువు దగ్గర పడుతుండడంతో అభ్యర్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నామినేషన్లు సమర్పిస్తున్నారు. వరంగల్ పార్లమెంట్ స్థానానికి సోమవారం పది మంది అభ్యర్థులు 11 సెట్లలో నామినేషన్లు దాఖలు చేశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తొలి సెట్ నామినేషన్ ను డాక్టర్ కడియం కావ్య దాఖలు చేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కేఆర్ నాగరాజు, దొమ్మటి సాంబయ్యలతో కలిసి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిగా సుధీర్ కుమార్..

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ ఎస్ అభ్యర్థిగా సుధీర్ కుమార్ నామినేషన్ వేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీలు బండ ప్రకాశ్, బస్వరాజ్ సారయ్యలతో కలిసి వరంగల్ కలెక్టరేట్ కు చేరుకున్న సుధీర్ కుమార్ రిటర్నింగ్ అధికారి ప్రావిణ్యకు నామినేషన్ పత్రాలను సమర్పించారు.

## మహబూబాబాద్‌లో..

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ సోమవారం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు నామినేషన్ దాఖలు చేశారు. తొలుత భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మూడు వేల మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ స్టేడియం నుంచి ముత్యాలమ్మ గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడే కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిరణ్ రిజుజ, బీజేపీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎంపీ గరికపాటి రాంమోహన్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మూర్తినేని ధర్మారావు పాల్గొన్నారు.

## అభ్యర్థులు వీరే..

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి పది మంది తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కడియం కావ్య, బీఆర్ ఎస్ అభ్యర్థిగా మారపల్లి సుధీర్ కుమార్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా ఈసంపల్లి వేణు, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా మేకల సుమన్, విడుతలై చిరుతాయ్ గల్ కచ్చి పార్టీ అభ్యర్థిగా మచ్చ దేవేందర్, స్వతంత్ర అభ్యర్థులుగా తాళ్లపల్లి వెంకటయ్య, మండా నరేష్, బొచ్చు రాజు, శనిగరపు రమేష్ బాబు, పోగుల అశోక్ నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ఇండిపెండెంట్ అభ్యర్థి శనిగరపు రమేష్ బాబు రెండు సెట్ల నామినేషన్లు వేశారు. మహబూబాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్, యూసీసీఆర్ఐఎంఎల్ అభ్యర్థిగా పగిడి ఎర్రయ్య, స్వతంత్ర అభ్యర్థిగా పాల్వంచ దుర్గ, మైపతి అరుణ్ కుమార్ తదితరులు నామ పత్రాలు దాఖలు చేశారు.

# మీ ఆశీర్వాదంతో.. అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తా

**రైల్వే డివిజన్, కోచ్ ఫ్యాక్టరీ సాధిస్తా..**

**వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మీరు ఆశీర్వదించి పార్లమెంటుకు పంపిస్తే అసాధ్యాన్ని సుసాధ్యం చేసి రైల్వే డివిజన్ తోపాటు కోచ్ ఫ్యాక్టరీ సాధిస్తానని వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ప్రకటించారు. రైల్వే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానని హామీ ఇచ్చారు. హనుమకొండలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను కాజీపేట రైల్వే జంక్షన్ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, మజ్దూర్ యూనియన్ మాజీ సికింద్రాబాద్ డివిజనల్ ప్రెసిడెంట్, ఏఐఆర్ఆర్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్, శ్రమశక్తి అవార్డు గ్రహీత డాక్టర్ కర్ర యాదవరెడ్డి నాయకత్వంలో పలువురు నాయకులు, డీటీఎఫ్ సీనియర్ నాయకుడు సోమయ్య, ఏఐజీఎస్‌యూ జాతీయ అధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు, రచయిత, గాయకుడు లింగాల ఇమ్మానుయెల్, దినకర్, మహేందర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా కాజీపేట రైల్వే జంక్షన్ ప్రాముఖ్యం, ఇక్కడి నుంచి రైల్వేకు అందే ఆదాయం, ఎన్నో దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న కాజీపేట డివిజన్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సాధన, ఇక్కడి నుంచి అన్యాయంగా తరలిస్తున్న క్రూ లింకుల అంశాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ... ప్రజలందరి ఆశీర్వాదంతో వరంగల్ ఎంపీగా గెలిస్తే.. వరంగల్ ప్రజలు అనేక దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కాజీపేటకు డివిజన్‌తోపాటు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సాధించి తీరుతానఅన్నారు. ఇక్కడి రైల్వే ఉద్యోగులు, కార్మికులపై తనకు సంపూర్ణమైన అవగాహన ఉందని, రైల్వే జంక్షన్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ ఎన్నికల్లో అందరూ తనకు మద్దతు తెలిపి, ఎంపీగా గెలిపించాలని కోరారు. అదేవిధంగా ఆలిండియా గ్రామీణ తపాల ఉద్యోగుల జాతీయ అధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు కడియం కావ్యను కలిసారు. ఈ సందర్భంగా గ్రామీణ తపాల ఉద్యోగులను మోడీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, తీవ్రమైన పని ఒత్తిడికి గురిచేస్తూ వేధిస్తోందని కావ్య ఆరోపించారు. తాను ఎంపీగా గెలిచి, పార్లమెంట్‌లో గ్రామీణ తపాలా ఉద్యోగుల పక్షాన పోరాడుతానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వరంగల్ నుంచి ఏఐజీడీఎస్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన బొద్దును వెంకటేశ్వర్లును కడియం శ్రీహరి, కడియం కావ్య శాలువాతో సన్మానించారు.



## కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు..

స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి సమక్షంలో రఘునాథ పల్లి మండలంలోని కంచనపల్లి, జాఫరగఢ్ మండలంలోని తీగారం, ఘన్ పూర్ మండలంలోని నమిలిగొండ గ్రామాల నుంచి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన సుమారు 200మంది నాయకులు, కార్యకర్తలు, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. హనుమకొండ ఎక్సైజ్ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రైతాంగం సంక్షేమానికి పని చేస్తుందన్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. తనని ఎంపీగా గెలిపిస్తే, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేస్తానని భరోసా నిచ్చారు.

## బిషప్ ఉడుముల బాల ఆశీర్వచనం..

వరంగల్ బిషప్ ఉడుముల బాలను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉడుముల బాల ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆశీర్వచనలు అందజేశారు.

# పెద్ద రథంపై ఊరేగిన.. సీతారాములు

**ముగిసిన తిరుకళణ బ్రహ్మోత్సవం**

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** రంగశాయిపేట శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయంలో సోమవారం అంగరంగ వైభవంగా సాగిన రథోత్సవంతో స్వామి వారి తిరుకళణ బ్రహ్మోత్సవాలు ముగిసాయి. ముందు హనుమంత, గరుడ, శేష, అశ్వ, హంస వాహనాలను రక్షణగా ఉండగా పెద్ద రథంపై ఆశీనులైన సీతారామ చంద్రస్వామి ఊరేగారు. ఈ సందర్భంగా మంగళ హారతులతో పుర జనులు స్వామి వారికి స్వాగతం పలికారు. దేవస్థాన ట్రస్టీ స్వగృహం ఎదుట తిరుమంగళ హారతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగేందుకు పోటీ పడ్డారు. దీంతో ఆ ప్రాంతం జైశ్రీరాం అనే నినాదాలతో మారుమ్రోగింది. దేవాలయం సమీపానికి చేరుకున్న పెద్ద రథానికి ఆలయ స్థల దాతలు దొరవారు మంగళ నీరాజనం పలికి కుంభహారతి సమర్పించారు. అనంతరం మంగళ వాయిధ్యాల నడుమ ఉత్సవ విగ్రహాలను దేవాలయం లోనికి తీసుకొచ్చారు. రాత్రికి స్వామివారికి పుష్పయాగాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండ్రీ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకటరామ నరసింహమూర్తి శాస్త్రి, బోలుగొడ్డు అనిల్, వద్దిరాజు ప్రశాంత్, పాలకుర్తి రవళి, సుమన్, గొల్లపెల్లి సరిత, సుదర్శన్, విలాసాగరం శీను, చిన్న సోమ మనోహర్, శంకేసి అనిల్, వల్పదాసు కృష్ణ, ఆలయ ప్రధాన పూజారి తిరుమల శ్రీధరాచార్యులు, కురుమ కుల కరసేవకులు చిగిరి పూర్ణచందర్, మండల నాగేశ్వరరావు, బండ సాంబయ్య, మండల రాంబాబు, కమ్మరి, గొడ్ల, మంగలి కులస్తులు స్వామివారి సేవలో పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com